www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

శుక్రవారం

09 మే 2025

## విలేఖరులు కావలెను



కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



# పాక్‌కు కాళరాత్రి



## దాడులతో విరుచుకుపడిన త్రివిధ దళాలు

## రాత్రంతా బాంబుల మోత

అంచనాకు అందని నష్టం

ఆర్థిక, సైనిక స్థావరాల లక్ష్యంగా దాడులు

- కరాచీ పోర్ట్ ను ధ్వంసం చేసిన భారత వాయుసేన
- లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ పెషావర్, సియాల్ కోట్, రావల్పిండి నగరాలపై దాడులు
- దేశంపై అతిపెద్ద దాడిగా అభివర్ణన
- పెషావర్ పాక్ ప్రధాని ఇంటి సమీపంలో బాంబులు
- సురక్షిత ప్రాంతానికి షహబాజ్ షరీఫ్
- మూడు పాక్ యుద్ధ విమానాలను కూల్చిన ఆర్మీ
- ఎఫ్17, ఎఫ్ 16 యుద్ధ విమానాల పేల్చివేత
- కూలినట్టు అంగీకరించిన పాక్
- పట్టుబడిన ఇద్దరు పైలెట్లు
- ప్రాణ, ఆస్తి నష్టం జరగలే: భారత రక్షణ శాఖ
- తొలుత జమ్ము, ఉదంపూర్, పఠాన్ కోట్ ఎయిర్ బేస్ లను టార్గెట్ చేసిన దాయాది
- బ్లాక్ అవుట్ లో జమ్ము, కశ్మీర్, జైసల్మేర్, రాజస్థాన్
- 54 ఏళ్ల తర్వాత ఇదే మొదటి సారి

2లో





# పాక్‌కు కాళరాత్రి

## ప్రాణ, ఆస్తి నష్టం జరగలే : భారత రక్షణ శాఖ

**జమ్ము, పఠాన్‌కోట్, ఉధంపూర్ సైనిక స్థావరాలపై పాకిస్తాన్ దాడులకు తెగబడిందని రక్షణ శాఖ అధికారిక ప్రకటన చేసింది. పాక్ దాడుల్లో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని తెలిపింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టామని వెల్లడించింది. గురువారం పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులు జమ్మూ కాశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాయని తెలిపింది. ఎటువంటి ప్రాణనష్టం లేదా నష్టం జరిగినట్లు నివేదికలు లేవు. భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి, ప్రజల భద్రతను నిర్ధారించడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నదని ప్రకటించింది.**

## జమ్ము ఎయిర్ పోర్ట్ పై దాడి

**న్యూఢిల్లీ :** పాక్ జమ్మును టార్గెట్ చేస్తూ.. గురువారం రాత్రి ఎయిర్ పోర్ట్ పై రాకెట్ దాడి చేసింది. మరో ఏడు చోట్ల పేలుళ్లు సంబంధించాయి. ఎనిమిది మిస్సైళ్లు, డ్రోన్లను పాక్ జార విడవగా.. అప్రమత్తంగా ఉన్న భారత్ ఆర్మీ వాటిని ఎక్కడికక్కడ కూల్చి వేసింది. ప్రమాద తీవ్రతను తగ్గించేందుకు జమ్ము కశ్మీర్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాకెట్ దాడి జరగగానే వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా బ్లాక్ అవుట్ ను అమలు చేసింది. విద్యుత్ సరఫరాను నిలిపేయడంతో జమ్ముకశ్మీర్ పూర్తిగా చీకటిమయంగా మారింది. దాంతో పాటు జమ్ము, కుప్వారా, పఠాన్ కోట్ లలో సైరన్ లను మోగించి ప్రజలను అప్రమత్తం చేసింది. అందరూ ఇళ్లలోనే ఉండాలని సూచించింది. దూరంగా ఉన్నవారు వెంటనే ఇళ్లకు చేరుకోవాలని సూచించింది. రాష్ట్ర వ్యాప్తంగా హై అలర్ట్ జారీ చేసింది. ఈ క్రమంలో పాక్ తో సరిహద్దును పంచుకుంటున్న రాజస్థాన్ ముందస్తు చర్యగా రాష్ట్ర వ్యాప్తంగా బ్లాక్ అవుట్ ను అమలు చేసింది.

### భారత్ 15 సైనిక స్థావరాలపై దాడికి యత్నం

గురువారం తెల్లవారు జామున ఉగ్రదేశం భారత్ లోని 15 సైనిక స్థావరాలను టార్గెట్ గా చేసుకుని డ్రోన్లు, క్షిపణులతో దాడికి ప్రయత్నించింది. ఈ దాడులను భారత బలగాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. మే 78 రాత్రి, పాకిస్థాన్ ఉత్తర, పశ్చిమ భారతదేశంలోని అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, లూధియానా, ఆదంపూర్, భటిండా, చండీగఢ్, నల్, ఫలోడి, ఉత్తరలై, భుజ్ సహా అనేక సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించింది. భారత సాయుధ దళాలూ ఈ దాడులకు ధీటుగా స్పందించాయి. పాక్ దాడులను ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యుఎఎస్ గ్రిడ్, వైమానిక రక్షణ వ్యవస్థలు (ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్) సమర్థంగా అడ్డుకున్నాయి. పాక్ మిస్సైళ్లను గగనతంలోనే పేల్చేసినట్లు వెల్లడించింది. ఈ మిస్సైళ్లను కుప్పకూల్చేందుకు ఎస్ 400 డిఫెన్స్ సిస్టమ్ ను వినియోగించినట్టు ఆర్మీ అధికారులు వెల్లడించారు. ఈ సిస్టమ్ ప్రస్తుత అత్యంత అధునాతన డిఫెన్స్ గా అధికారులు చెబుతున్నారు.

### గగనతలంలోనే తిప్పికొట్టిన సైన్యం

పంజాబ్ లోని అమృత్‌సర్ పరిధిలో, రాజస్థాన్ లోని కొన్ని సరిహద్దు గ్రామాల్లో క్షిపణి శిథిలాలు కనిపించాయి. వీటిని చూసి ప్రజలు ఆందోళన చెంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు, ఆర్మీ సిబ్బంది ఆయా ప్రాంతాలకు చేరుకున్నారు. జెతువాల్, మఖన్ విండి, పంధేర్‌లోని పొలాల్లో కనిపించిన క్షిపణి శిథిలాలను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని బిల్డింగులపై కూడా క్షిపణి శిథిలాలు చెల్లాచెదురుగా పడి ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. మరో వైపు భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో పంజాబ్‌లోని సరిహద్దు గ్రామాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు.

**కలంజ్యోతి ప్రతినిధి:**

పాక్ పరిస్థితి అస్తవ్యవస్థంగా మారింది. గురువారం రాత్రి నుంచి భారత్ ప్రారంభించిన దాడులు దాయాదికి కాళరాత్రిగా మిగిల్చాయి. దేశంలోని ప్రధాన నగరాలైన లాహోర్, ఇస్లామాబాద్, కరాచీ పెషావర్, సియాల్ కోట్, రావల్పిండి సహా ఎనిమిది నగరాలపై దాడులతో ఆ దేశం దద్దరిల్లింది. రాత్రంతా త్రివిధ దళాలు బాంబుల వర్షం కురిపిస్తూనే ఉన్నది. ఫలితంగా పాక్ ఎంత ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది అనేది అంతు చిక్కకుండా ఉన్నది. కరాచీ పోర్ట్ ను పూర్తి స్థాయిలో డ్రోన్లతో ధ్వంసం చేశాయి భారత సేనలు. ఇదే దాయాది దేశానికి అత్యంత ఆర్థిక మూలం. దాన్నే టార్గెట్ గా భారత్ బాంబులు కురిపించింది. ఫలితంగా కరాచీ పోర్ట్ నామరూపాల్లేకుండా అయిపోయింది. ప్రధాన నగరాలు కూడా భారీ ఎత్తున నష్టపోయాయి. పెషవార్ లోని పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ నివాసం సమీపంలో వరుస బాంబుల మోత మోగింది. ఫలితంగా షరీఫ్ బంకర్లలో తల దాచుకున్నారు. ఇతర మంత్రులు, అధికారులు కూడా బంకర్లలో తల దాచుకోవాల్సి వచ్చింది.

### పాక్ వీడనున్న ప్రధాని షరీఫ్

భారత్ దాడులను తట్టుకోలేక, సమాధానం చెప్పలేకపోయిన పాక్ ప్రధాని షరీఫ్ దేశం విడిచి పారిపోయే ప్రయత్నంలో ఉన్నట్టు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. బంకర్లలో తల దాచుకున్న షరీఫ్ వెంటనే పక్కనే ఉన్న దేశాల వైపు చూస్తున్నట్టు తెలుస్తున్నది. టర్కీ, పాలస్తీనా వంటి దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నట్టు తెలుస్తున్నది. చరిత్రలో కనీవినీ ఎరుగని దాడితో పాక్ పూర్తిగా భీతిల్లి చేతులెత్తేసింది. దేశమంతా రెడ్ అలర్ట్ ప్రకటించింది. దేశ ప్రధానియే బంకర్లలో దాచుకున్నాడంటే ఆ దేశ శక్తి సామర్థ్యాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. దాంతో తప్పనిస్థితిలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. దేశంపై జరుగుతున్న అతిపెద్ద దాడిగా పాక్ ప్రభుత్వం వెల్లడించింది. ఇదే క్రమంలో

### మూడు పాక్ యుద్ధ విమానాలను కూల్చిన ఆర్మీ

అంతకు ముందు పాక్ భారత్ లోని జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్‌లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని జేఎఫ్ 17, జేఎఫ్16ల మూడు యుద్ధ విమానాలతో దాడులు చేసే ప్రయత్నం చేసింది. కానీ, ఎస్400 డిఫెన్స్ సిస్టమ్ ఆ ఫైటర్ జెట్లను తుత్తునియలు చేసింది. మూడు విమానాలను కూల్చేసింది. రాఫెల్ యుద్ధ విమానాలకు పోటీగా ఎఫ్17 యుద్ధ విమానాలను పాక్ రంగంలోకి దింపినా.. ప్రయోజనం లేకుండా పోయింది. కూల్చేసిన మూడు విమానాల్లోని ఇద్దరు పైలెట్లను భారత జవాన్లు అదుపులోకి తీసుకున్నారు. జైసల్మేర్, అఖ్నూర్ ప్రాంతాల్లో ఒక్కొక్కరిని పట్టుకున్నారు. పాక్ యుద్ధ విమనాలు, డ్రోన్లు, క్షిపణులను భారత్ ఎస్ 400, ఎల్70 సిస్టమ్స్ ను వినియోగించి నేలకూల్చింది. రెండు జేఎఫ్ 17 యుద్ధ విమానాలను కోల్పోయినట్లు పాకిస్థాన్ అధికారికంగా అంగీకరించింది. భావోద్వేగంగా తీవ్రమైన నష్టం అంటూ వెల్లడించింది. ఈ ఘటనలో కొందరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోయారని పాకిస్తాన్ తెలిపింది. పైగా తాము యుద్ధం కోరుకోవడం లేదంటూ పాక్ ప్రభుత్వం మొసలి కన్నీరు కార్చింది.

### డ్రోన్లతో దాడులు

సరిహద్దు గ్రామాలైన అఖ్నూర్, జమ్ము, కశ్మీర్, పంజాబ్, అమృత్ సర్, కథూవా, రాజౌరీ, కరచ్, బుజ్, మొహాలీ, హోషియోపూర్ సహా పలు ప్రాంతాల్లో డ్రోన్లతో దాడులతో పాక్ విరుచుకుపడింది. వీటిని ఆర్మీ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి యాంటీ డ్రోన్ సిస్టమ్ ద్వారా కూల్చివేసింది. పాక్ ఆర్మీ వైష్ణోదేవి ఆలయంపై కూడా గురి పెట్టింది. ఆ డ్రోన్ ను కూడా భారత బలగాలు సమర్థవంతంగా కూల్చేశాయి. ఫలితంగా పాక్ సైనికులు ఆగ్రహావేశాలకు లోనై సరిహద్దు గ్రామాలపై కాల్పులకు తెగబడ్డారు. మోటార్ షెల్స్ తో ఇండ్లను టార్గెట్ చేస్తూ.. కాల్పులు జరిపారు. అప్రమత్తమైన ప్రజలు వెంటనే దగ్గర్లోని బంకర్లలోకి వెళ్లి తలదాచుకున్నారు.

### జైశంకర్‌కు అమెరికా విదేశాంగ మంత్రి ఫోన్

భారతదేశంపాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగిన మధ్య, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, భారత విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌తో మాట్లాడారు. వెంటనే ఉద్రిక్తతను తగ్గించుకోవాలని ఆయన సూచించారు. భారత్‌పాక్ మధ్య ప్రత్యక్ష సంభాషణకు అమెరికా మద్దతును ఆయన వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశంతో కలిసి పనిచేయడానికి అమెరికా నిబద్ధతను పునరుద్ఘాటించారు. కాగా, భారతదేశం తన చర్యలలో సంయమనం పాటించిందని జైశంకర్ తెలిపారు. అయితే, పాకిస్తాన్ వైపు నుండి ఉద్రిక్తత పెరిగితే తగిన సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ఈయూ అధికారులు, ఇటలీ ఉప ప్రధాని, సహా పలు దేశాల ప్రతినిధులు, విదేశాంగ మంత్రులతో జై శంకర్ దాడులపై వివరాలు వెల్లడించారు.

## భారత్ ఎదురుదాడి

పాక్ దుశ్చర్యతో ఆగ్రహానికి లోనైన భారత్ ఎదురుదాడికి దిగింది. పాక్ లోని ప్రధాన నగరాలైన ఇస్లామాబాద్, రావల్పిండి, సియాల్ కోట్, కరాచి, లాహోర్ లలోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్ పై డ్రోన్లతో విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకున్నది. దాంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాక్.. భారత డ్రోన్లను ఆపలేకపోయారు. చైనా వ్యవస్థను మన సైన్యం తుత్తునియలు చేసింది. ఫలితంగా లాహోర్ ఎయిర్ డిఫెన్స్ ధ్వంసమైంది. వీటితో పాటు రావల్పిండిలోని క్రికెట్ స్టేడియంపైనా డ్రోన్ తో కూడా టార్గెట్ చేశారు. గురువారం రాత్రి 8 గంటలకు మ్యాచ్ ఉండగా.. భారత్ మధ్యాహ్నం స్టేడియంపై దాడి చేసింది. పలు నగరాల్లో చేసిన దాడులకు పాక్ భారీగా ఆస్తుల నష్టాన్ని చవి చూడాల్సి వచ్చింది. ప్రధాన నగరాల్లో డ్రోన్ దాడుల వల్ల మొత్తంగా రూ.1600 కోట్లు నష్టం చేకూరినట్టు అధికారిక సమచారం.



# టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**కలంజ్యోతి, మంచిర్యాల :** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టాస్క్ శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టాస్క్ అధికారి సాయికుమార్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ మొదటి విడతలో ఎంపికైన 40 మంది నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా సి, సీ++, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ&ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు శిక్షణలో పొందిన అనుభవంతో అందివచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఉగ్రవాదులను ఏరివేయండి

## సీఎం రేవంత్ రెడ్డి

### మా సంపూర్ణ మద్దతు

**కలంజ్యోతి, హైదరాబాద్ :** భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'కు సంఘీభావంగా హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంఘీభావ ర్యాలీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హాజరయ్యారు. సెక్రటేరియట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో సీఎం తన భుజాన జాతీయ జెండా వేసుకొని పాల్గొనడం విశేషం. ర్యాలీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అక్కడి నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కొనసాగింది. టెర్రరిస్టుల దాడిలో అమరులైన సైనికులకు సీఎం



రేవంత్ రెడ్డి, మంత్రులు, అధికారులు నివాళులర్పించారు. అనంతరం ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ర్యాలీ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మన ఆడబిడ్డల నుదిటి సింధూరాన్ని తుడిచిన ఉగ్రవాదులకు భారత సైన్యం గట్టి గుణపాఠం చెప్పింది. భారతదేశ ప్రజలంతా ఒక్కటే. దేశ సార్వభౌమాధికారంపై దాడిచేస్తే, దాడిచేసిన వారికి భూమి మీద నూకలు ఉండవని స్పష్టం చేశారు. ఎన్నికలు ఉన్నప్పుడు రాజకీయాలు వేరే విషయం. కానీ, ఉగ్రవాదంపై పోరాటంలో దేశం ఏకం. రాహుల్



గాంధీ స్వయంగా ప్రధాని మోదీని కలిసి ఉగ్రవాదులపై చర్యలు తీసుకోండి, మా మద్దతు మీకు ఉంటుంది అని అన్నారని తెలిపారు. మా శాంతి స్వరూపాన్ని చేతగానితనంగా భావించకూడదు. అటువంటి శక్తులకు సమాధానం ఆపరేషన్ సిందూర్ అని అన్నారు. ఈ సంఘీభావ ర్యాలీ దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఉగ్రవాదంపై పోరాటంలో తెలంగాణ రాష్ట్రం సైన్యానికి పూర్తి మద్దతుగా ఉందని ఈ ర్యాలీ ద్వారా తేల్చి చెప్పింది.




# భారత సైనికులకు మద్దతుగా పూజలు

**కలంజ్యోతి, నిర్మల్ :** పహల్గాంలో ఇటీవల హిందువులపై జరిగిన దాడికి ప్రతీకారచర్యగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రవాదుల స్థావరాలను మట్టుపెట్టిన మన భారతీయ త్రివిధ దళాల సైనిక బలగాలకు మద్దతు తెలియజేస్తూ పట్టణంలోని స్థానిక నాయిడివాడ రెండోవార్డులో తాజా మాజీ కౌన్సిలర్ సాదం స్వప్న అరవింద్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించారు. ఇందులో భాగంగా స్థానిక సంజీవని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మన సైనికులకు ధైర్య స్థైర్యాలను శక్తి, యుక్తులను అందించి వారికి అండగా హనుమంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొరిటికంటి లింగన్న, గజ్జ పోశెట్టి, నాయిడి రమేష్, రాం మహేష్, దుబ్బ నారాయణ, లక్ష్మణ్, కూన రాములు, సుదర్శన్, రామ్ మల్లేష్, సాయినాథ్, భరత్, ఏపూరి ప్రమోద్, యువకులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి రాజేశ్వరి

**కలంజ్యోతి, మంచిర్యాల :** యూపీఎస్ సీ సీఎస్ టీ 2026 (సివిల్ సర్వీసెస్) పరీక్ష కోసం 2025 26 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100 మంది మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీలు) అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33,33 శాతం సీట్లు, అన్ని రిజర్వుడ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. డిజిటలైజ్డ్ తరగతి గది, ఢిల్లీ, దేశంలోని ఇతర ప్రాంతాల నుండి ప్రఖ్యాత బోధన సిబ్బంది, ల్యాబ్, లైబ్రరీ, ఇంటర్నెట్, వైఫై, వెబ్సైట్, నాణ్యమైన వసతి సౌర్యాలను కల్పించడం కొరకు పరిశీలిస్తున్నారని తెలిపారు. స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపిక పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని తెలిపారు. సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని ప్రొఫెషనల్/ సాధారణ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు ఆన్లైన్లో https://cet.cgg.gov.in/tmreis వెబ్ సైట్ ద్వారా ఈ నెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని, జూన్ 5వ తేదీన జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల తల్లిదండ్రులు/సంరక్షకుల వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, వివరాలకు 04023236112లో సంప్రదించాలని, ఆసక్తి అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

4 కలంజ్యోతి
శుక్రవారం 09.05.2025 General News



## పొన్నం పేరుపై ప్రత్యేకపూజలు

**కలంజ్యోతి, మల్యాల :** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామికి మల్యాల మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ అభిమాన నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు మంద నాంపల్లిగౌడ్, సురేష్, ధరూర్ మాజీ సర్పంచ్ శీలం మల్లేశం, దారం రాజు, రఘు, తదితరులు పాల్గొన్నారు .



## హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలోని మఠమాంజనేయ స్వామి ఆలయంలో హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూ.. ఈ నెల 22 గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులు, హిందువులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని హిందూ ఐక్యతను చాటి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాంకిషన్, లక్ష్మీనారాయణ, వేణు, ప్రసాద్, సురేష్, నాగరాజు, రవి, ఆనందం తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్
# జన్మదిన వేడుకలు

**కలంజ్యోతి, మల్యాల :** తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మల్యాల మండలంలో గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బ్లాక్ సమీపంలో గుడి వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మ్యాక లక్ష్మణ్, మండల యూత్ అధ్యక్షుడు శనగరపు తిరుపతి, మండల యూత్ ఉపాధ్యక్షుడు నాగులపేట సంజీవ్, లక్ష్మణాచారి, తాళ్ల హరినాథ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, విరబత్తిని ప్రతాప్, కోరేపు వెంకటేష్, కటుకం వినయ్, నల్లపు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ కుందబత్తిని అనిల్ కుమార్, దూడం రామాంజనేయులు, సంత ప్రకాష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, ఎండీ ఇమామ్, జాపర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకే
# రాజీవ్ యువవికాసం

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**కలంజ్యోతి, మంచిర్యాల :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకం ద్వారా అర్హులకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో రెవెన్యూ ప్రత్యేక ఉప పాలనాధికారి డి.చంద్రకళ, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడీ చాతరాజుల దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి జనార్థన్లతో కలిసి రాజీవ్ యువవికాసం అక్షరాస్యత (నిల్ప్), ఎస్ఎస్ సీ ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకంలో అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులకు ఆర్థిక రుణ సదుపాయం కల్పించి ఉపాధి పొందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అక్షరాస్యత కార్యక్రమంలో జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసుకొని 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇదే స్ఫూర్తితో మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షా ఫలితాలలో జిల్లా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని, ముున్ముందు మరింత ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం
### అందజేసిన శ్రీదుర్గవాని హెల్పింగ్ పౌండేషన్

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన నిరుపేదలైన ముస్కు రాధికా అబ్బాయి భవాని ప్రసాద్ (17) కొన్ని రోజుల నుంచి అనారోగ్యం బాధపడుతున్నాడు. 'మన ఊరు మన వార్తలు' అనే వాట్సాప్ గ్రూప్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న శ్రీ దుర్గా భవాని హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులు గంగ మహేష్, రాజేందర్ స్పందించి వెంటనే రాధిక కుటుంబానికి హాస్పిటల్ ఖర్చుల కోసం రూ.11వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థికసాయం చేసిన శ్రీ దుర్గా భవాని హెల్పింగ్ ఫౌండేషన్ సభ్యులకు అజారుద్దీన్, గుగ్గిల మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు
# రాష్ట్రస్థాయి పురస్కారం

**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) రాష్ట్ర స్థాయి అవార్డును కైవసం చేసుకుంది. 202425 ఆర్థిక సంవత్సరంలో మహిళా సంఘాలకు లక్ష్యానికి మించి బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయటంలో సంస్థ ముందుంది. రుణాల రికవరీలో కూడా రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. ఈ కృషికి గాను హైదరాబాద్లోని మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, మహిళాశిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, ప్రధాన కార్యదర్శి లోకేశ్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్ లు ఈ అవార్డును ప్రదానం చేశారు. అవార్డును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, డిపిఎం జ్ఞాను, ఏపీఎం సుదర్శన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు రావడానికి ప్రోత్సాహం కల్పించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.






# హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభం

**కలంజ్యోతి, హైదరాబాద్** చెరువులు, కుంటలు, పార్కులు తదితర ప్రభుత్వ భూములను కాపాడే లక్ష్యంతో ఏర్పడిన హైడ్రా మొట్టమొదటి పోలీస్ స్టేషన్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ లో బుద్ధ భవన్ పక్కనే నిర్మించిన హైడ్రా భవన్ ను గురువారం సీఎం ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్, ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి, మేయర్ విజయలక్ష్మి, ఇతర అధికారులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం హైడ్రా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఆ తర్వాత హైడ్రా కు కొత్తగా కేటాయించిన డీసీఎం, స్కార్పియో కార్లు, బైక్స్ ను ప్రారంభించారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ను పరిశీలించారు. హైడ్రా స్టేషన్ లోని వివిధ విభాగాలను సీఎం కు వివరించారు కమిషనర్ రంగనాథ్.



## భీమదేరపల్లిలో పొన్నం జన్మదిన వేడుకలు

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** రాష్ట్ర బీసీ సంక్షేమ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ జన్మదినాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిర కార్యక్రమం హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కాంతాల శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ హాజరయ్యారు. భీమదేవరపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిట్కురి అనిల్ రక్తదానం చేశారు. అలాగే.. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, కవ్వ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, గనబోయిన కొమురయ్య, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, చంద్రశేఖర్ గుప్తా, అశోక్ ముఖర్జీ, ఊసకోయిల ప్రకాష్, మహమ్మద్ తకిల్, నాయకులు పాల్గొన్నారు.









## చిన్నపాటి సాంకేతికతతో లెక్కలు సులభంగా చేయొచ్చు

### సీఎల్ జీ నాథ్

**కలంజ్యోతి, శేరిలింగంపల్లి :** మాదాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ నాలుగవ రోజు లో భాగంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ఆహ్వానం మేరకు ఆర్ బీ ఐ రిటైర్డ్ ఉద్యోగి సీఎల్. జి నాథ్ పాఠశాలకు విచ్చేసి ప్రార్ధన లో పాల్గొని గణితం పట్ల ఆసక్తి, అభిరుచి, సులభమైన పద్ధతి లో గణితం నేర్పడానికి అనువుగా క్విక్కర్ లెర్నింగ్ అనే సమూహం తో తను పరిశోధించిన గణిత భావనలు పిల్లలకు నేర్పించారు. ఎక్కాలు లేకుండా కేవలం 100 అంకెలతో 9 లోపు సంఖ్యల గుణాకార భావన, వితౌట్ బారోయింగ్, సబ్స్ట్రాక్షన్, 1వ తరగతి విద్యార్థుల కు కేవలం ఐదు అంకెలతో ( 1,2,3,4,5) కూడిక లను నేర్పే విధానం అవగాహన పరిచి పిల్లల చే చేయించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నవతెలంగాణ జర్నలిస్ట్ నర్సింలు తన పిల్లల తో, పోలీస్ కానిస్టేబుల్ నర్సింలు కుమార్తె తో పాల్గొని ప్రభుత్వ పాఠశాల గొప్పతనం గురించి సమ్మర్ క్యాంప్ నడిచే విధానం పట్ల ఆనందిస్తూ ప్రోత్సహిస్తూ అభినందించారు.



## పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక చరిత్ర బుధవారం నుంచి రెండు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ నాటకానికి గ్రామస్తులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నాటకంలోని సన్నివేశాలు, నటీనటుల అద్భుతమైన నటన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. చాలారోజుల తర్వాత ఇలాంటి నాటకం చూడటం చాలా ఆనందంగా ఉందని ప్రేక్షకులు అన్నారు.



## భారత సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

**కలంజ్యోతి, మల్యాల :** పట్టణంలో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైన సందర్భంగా భారత సైన్యానికి మద్దతుగా గురువారం సాయంత్రం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. అంగడి బజార్ నుంచి మార్కండేయ గుడి వరకు జాతీయ జెండాలతో నిర్వహించిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని, ఖబడ్దార్ తీవ్రవాదులారా అంటూ నినాదాలు చేశారు. దొంగ ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, శనిగరపు తిరుపతి, విరాబత్తిని ప్రతాప్, కాటుకమ్ వినయ్, తాళ్ల హరినాథ్, కొండ బత్తిని అనిల్ కుమార్, కోరేపు వెంకటేష్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

6
కలంజ్యోతి
శుక్రవారం 09.05.2025 General News



పీవోకే స్వాధీనం ఖాయమే
పాక్ నగరాల్లో వైమానిక దాడులు
భారత్ లో దాడులను తిప్పికొట్టిన ఎస్–400
తొలిసారి వినియోగంలోనే సత్తాచాటుతున్న ఏడీఎస్
పాక్ డబుల్ గేమ్.. చావును కొనితెచ్చుకోవడమే





# పిక్చర్ అభీ బాకీ హై!

## ప్రధాని నరేంద్ర మోదీ





**న్యూ ఢిల్లీ :** ‘ఆపరేషన్ సిందూర్’ ట్రైలర్ మాత్రమే అని ఇంకా సినిమా (పిక్చర్) మిగిలే ఉందని, పీవోకేను భారత్ స్వాధీనం చేసుకోవడం ఖాయమని, ఆ సమయం ఎంతో దూరంలో లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం అజిత్ ధోవల్ తో భేటీ అనంతరం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆపరేషన్ ఇంకా కొనసాగుతుందన్నారు. ఉగ్రవాదంపై మెత్తబడేదే లేదన్నారు. ఇప్పటికే భారత్ ఉగ్రవాద బాధిత దేశంగా ముద్ర పడిందన్నారు. ఆ ముద్రను చెరిపేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశంలో ఉగ్రవాదం అనే పదం వినిపించడానికి వీలు లేదన్నారు. కశ్మీర్ అంశంపై ఇక పూర్తిగా చరిత్రలో వివాదాలు లేకుండా చేస్తామన్నారు. పీవోకే స్వాధీనానికి ఎంతో దూరం లేమని ప్రధాని తెలిపారు.

**పాక్ లో అల్లకల్లోలం..**

ఆపరేషన్ సిందూర్ తరువాత పాక్ ప్రతీకార చర్య దిశగా బుధవారం అర్థరాత్రి భారత సరిహద్దులోని పలు ప్రాంతాలను టార్గెట్ గా చేసుకొని పలు మిస్సైల్స్ ను వదిలింది. దాంతో భారత్ ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అలర్ట్ అయింది. పాక్ నుంచి వచ్చిన మిస్సైల్స్ ను ఎక్కడికక్కడే కుప్పకూల్చింది. ఈ సిస్టమ్ ను భారత్ వినియోగించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. పాక్ కుక్క తోక వంకరే అన్నట్లుగా భారత్ లోని పౌరుల ప్రాంతాలను టార్గెట్ చేసుకోవడంతో గురువారం ఉదయం పలు ప్రాంతాలపై భారత్ విరుచుకుపడింది. దాంతో పాక్ వ్యాప్తంగా అల్లకల్లోలం చెలరేగుతుంది. భారత్ లోని ప్రాంతాలను టార్గెట్ గా చేసుకుంటే ప్రపంచ పటంలో పాక్ ను లేకుండా చేస్తామని త్రివిధ దళాలు చెప్పకనే చెబుతున్నాయి.

**శాంతి వచనాలు.. దాడులకు ప్రయత్నం..**

పాక్ డబుల్ గేమ్ కు భారత్ ధీటుగా సమాధానం ఇస్తుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం తాము సైన్యం, పౌరులను టార్గెట్ చేయలేదని కేవలం మానవత్వానికి మచ్చ తీసుకువస్తున్న ఉగ్రవాదులనే టార్గెట్ గా చేశామని చెప్పారు. ఇక కొనసాగించాలని తాము భావించడం లేదని భారత్ ప్రకటించింది. మరో వైపు పాక్ రక్షణ శాఖ మంత్రి ఆసిఫ్ ఖవాజా కూడా శాంతి మంత్రాన్ని వల్లేవేశారు. అర్థరాత్రి భారత్ సరిహద్దులోని 15 ప్రధాన పట్టణాలను టార్గెట్ గా చేసుకొని మిస్సైల్స్ ను వదిలారు. భారత్ అలర్ట్ తో ఎస్-400తో వీటిని పూర్తిగా తిప్పికొట్టాము. దాంతో ప్రధాని, సైన్యం మరింత సీరియస్ అయ్యారు. పాక్ కు సీరియస్ గానే చెప్పాలని, ఆపరేషన్ కొనసాగించాలని సైన్యానికి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దాంతో గురువారం వేకువ జాము నుంచి త్రివిధ దళాలు పాక్ లోని అన్ని ప్రధాన ప్రాంతాలు, ఎయిర్ బేస్ లు, ఆర్మీ కార్యాలయాలుపై దాడులను కొనసాగిస్తుంది.



# ఈషారెబ్బా సొగసుల గాలం

తెలంగాణ పిల్ల ఈషారెబ్బా నిత్యం హాట్ హాట్ ఫొటో షూట్లతో రెచ్చిపోతోంది. వయసు పెరుగుతున్నా సరే కుర్ర హీరోయిన్లకంటే అందంగా కనిపిస్తోంది. వరంగల్ కు చెందిన ఈ బ్యూటీ.. వరుస మూవీ ఆఫర్లతో అప్పట్లో హల్ చల్ చేసింది. మధ్యలో సెకండ్ హీరోయిన్ గా చేసింది. అయినా పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో మలయాళంలో, తమిళంలో కొన్ని సినిమాల్లో మెయిన్ హీరోయిన్ గా మూవీలు చేసింది. లిప్ కిస్ లు, రొమాంటిక్ సీన్లలో కూడా నటించేందుకు వెనకాడలేదు. కానీ.. అమ్మడికి లక్ పెద్దగా కలిసి రాలేదు. దాంతో హీరోయిన్ గా బలమైన ముద్ర వేయలేకపోయింది. కానీ ఏ రకమైన పాత్రలు వచ్చినా సరే వద్దనకుండా చేసేస్తోంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అందాలను కూడా భారీగానే ఆరబోస్తోంది. తాజాగా మరోసారి రెచ్చిపోయింది. ఈ సారి తన నడుము అందాలను ఘాటుగా చూపించేసింది. ఇందులో ఆమె కత్తిలాంటి అందాలకు అంతా ఫిదా అయిపోతున్నారు. ఈ ఫొటోలను చూసిన వారంతా వావ్ అనకుండా ఉండలేకపోతున్నారు.

